క్లుప్తంగా

చీకటి రోజులు పునరావృతం కాకూడదు



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు గడిచిందని, అటువంటి చీకటి రోజు పునరావృతం కాకూడదని పలువురు ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. స్థానిక డీసీఎంఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఎమర్జెన్సీ డే చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి, పౌరుల ప్రాథమిక హక్కులను అణచివేయటమే లక్ష్యంగా నాడు దేశంలో ఎమర్జెన్సీ విధించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకవర్, ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన షేక్ షబ్నం

ఏలూరు(మెట్రో): జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని ఏపీఎస్‌ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ అధికారి షేక్ షబ్నం స్థానిక జెడ్పీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఘంటా ప్రసాద్ ఉన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి



ఆర్టీసీ డీపీటీఓను కలిసిన జై భీమ్ అసోసియేషన్ నాయకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లాలో ఆర్టీసీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం కోరారు. ఆమె నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్టీసీ జై భీమ్ అసోసియేషన్ ఏలూరు జిల్లా, ఏలూరు డిపో కమిటీల నాయకులు ఆమెను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో జై భీమ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.రమేష్, కేవీ రావు, ఏలూరు డిపో అధ్యక్ష, కార్యదర్శులు జీవీ రావు, కె. బాబూరావు, జాయింట్ సెక్రటరీ పీ. బాలస్వామి, కోశాధికారి ఎస్. సునాథ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ మార్గంలో అవస్థలు

- వర్షం వస్తే చెరువులను తలపిస్తున్న గోతులు
- విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు



అమీనాపేటలో వసతి గృహాలకు వెళ్లే రోడ్డు ఇలా..



వర్షపు నీటితో నిండిన రోడ్డు గోతులు

ఏలూరు (టూటౌన్): ఎనిమిది హాస్టళ్లు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం, రెండు విద్యుత్ కార్యాలయాలు ఉన్న ఏలూరులోని జీఎంసీ బాలయోగి సైన్స్ పార్కు మార్గం అంతా గోతుల మయంగా మారింది. ఈ మార్గం కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉంది. ఈ మార్గంలో రోజూ 2000 మంది హాస్టల్ పిల్లలు ఉదయం, సాయంత్రం రాకపోకలు సాగిస్తుంటారు. సోషల్ వెల్ఫేర్, విద్యుత్ కార్యాలయాలకు వచ్చి వెళ్లే ప్రజానికం, అధికారులు, సిబ్బంది అంతా ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్లాలి. రాకపోకల సమయంలో పిల్లలు సాక్సులు, షూ తడిచి పోతున్నాయి. శాండిల్స్, స్లిప్పర్స్ వేసుకుంటే బురద నీరు బట్టలపై పడుతుంది. ఈ మార్గానికి మోక్షం లేదా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ఫలించని ఆందోళనలు

నిత్యం వేలాది మంది విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో గోతులు పూడ్చి డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ ఇప్పటికే పలు విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు ఆందోళన చేసినా ప్రభుత్వానికి, అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. కలెక్టర్, అధికారులు తక్షణమే స్పందించి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ సముదాయాలకు వెళ్లే మార్గంలో రోడ్డును తక్షణమే బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చినుకు పడితే అన్నీ అవస్థలే

అమీనాపేట హాస్టల్స్ సముదాయానికి వెళ్లే మార్గంలో చిన్నపాటి వర్షం పడితే చాలు విద్యార్థులు పడే అవస్థలు వర్ణనాతీతం. డ్రెయిన్లు పొంగి పొర్లి రోడ్ల పైకి మురుగునీరు చేరుతుంది. ఆ మురుగు నీటిలోనే విద్యార్థులు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ మార్గాన్ని బాగు చేయాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు,ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరబెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డును పునర్నిర్మించాలి



2000 మంది హాస్టల్ విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే అమీనా పేట జీఎంసీ బాలయోగి సైన్స్‌పార్కు రోడ్డును పుర్నిర్మించాలి. ఈ మార్గంలో విద్యుత్ కార్యాలయాలకు వెళ్లే ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలి. అధికార యంత్రాంగ ఈ మార్గాన్ని బాగు చేయని పక్షంలో సీఐటీయూ సంఘం తరుపున గోతులను పూడ్చి సంబంధిత అధికారులకు సిగ్గు వచ్చేలా చేస్తాం.

– బి.సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు, సీఐటీయూ, ఏలూరు

అసౌకర్యం లేకుండా చూడాలి



హాస్టల్ విద్యార్థులు, ప్రజలకు అమీనా పేట సైన్స్‌పార్కు రోడ్డులో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేయాలి. మురుగు నీటిలో నిత్యం రాకపోకలు సాగించడం వల్ల విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. చిన్నపాటి గోతులను పూడ్చడంలోనే అధికారులు అలసత్వం వహించడం తగదు. సమస్యను పరిష్కరించాల్సిన ఆవశ్యకత అధికారులు, ప్రజాప్రతినిధులపైనే ఉంది.

– ఎండీ ఇస్మాయిల్ షరీఫ్, సామాజిక కార్యకర్త, ఏలూరు

మర్యాదపూర్వక కలయిక



మాజీ ముఖ్యమంత్రి జగన్‌ని కలిసిన చిరంజీవి

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు నెరుసు చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జగన్ ఆప్యాయంగా పలుకరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించామనేది వివరించాలని, కూటమి పాలనలో బీసీలకు చేసిందేమీ లేదనే విషయాన్ని వివరించారని తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన భక్తుడు నిమల రాము బుధవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఆయన కుటుంబసమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ఇరాన్‌పై అమెరికా దాడులు దుర్మార్గం



వసంత మహాల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఏలూరు (టూటౌన్): ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయేల్ దాడులను ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు వసంత మహాల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అమెరికా యుద్ధోన్మాదం నశించాలి.. యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి కావాలంటూ నినదించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎంసీపీఐ యు జిల్లా కార్యదర్శి శ్రావణంపూడి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన సంప్రదాయ విదేశాంగ విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఇరాన్‌పై దాడులతో ఆయిల్ సంక్షోభం వస్తుందని ఆందోళన చేశారు. దేశ ప్రజలపై భారాలు పడతాయని చెప్పారు. భారత్‌కు ఇరాన్ ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. ఇరాన్‌పై దాడి చేయడానికి అమెరికా కుంటిసాకులు చెబుతోందని ఆరోపించారు. అమెరికా దాడి ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలను తీవ్రతరం చేస్తుందని, ప్రపంచ శాంతి పైన, సాధారణ ప్రజల జీవనోపాధి మీద వినాశకరమైన ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా, గాజాపై ఇజ్రాయేల్ దాడులను కూడా ఆపాలన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆర్ లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, నారపల్లి రమణారావు, ఎస్ మహంకాళీ రావు, ఎ.శ్యామలారాణి, అరుణ, ఆర్‌వీఎస్ నారాయణ, వై.కనకారావు, గొట్టాపు రవి కిషోర్, కట్టా భాస్కరరావు, పిచ్చుక ఆదిశేషు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, ముంగం అప్పారావు,పల్లి లింగరాజు, గడసాల వెంకటరమణ, ప్రసాదు, కాకర్ల శ్రీను, బి వీరభద్రం, నాగరాజు, సాయి, యు. రాంబాబు, నాగేశ్వరరావు,మురళి, లోవరాజు,యూ. శ్రీను, మాణిక్యాలరావు, దుర్గారావు, ఎంసీపీఐయూ నేత డి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, పౌష్టికాహారం అందించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): బాల బాలికలు అందరికీ ఉచిత వైద్యం, పౌష్టికాహారం, నాణ్యమైన వైద్యం, భద్రత కల్పించాలనే అంశాలతో జిల్లా న్యాయ సేవా సంస్థలు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని డీఎల్ఎస్ఏ జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో నల్సా (చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్) స్కీం 2024, సాథీ, ద్వాన్ కమిటీలు అనుసరించాల్సిన విధి విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ, గ్రామీణ పాఠశాలల్లో బాలబాలికలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు. నేడు అసాంఘిక శక్తులు విద్యార్థులే లక్ష్యంగా మాదక ద్రవ్యాలను విరివిగా అమ్ముతున్నాయని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. బాల బాలికలకు సమస్యలు ఎదురైతే 1098 లేదా 15100 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. డ్రాపౌట్స్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలకు ప్రవేశం కల్పించాలన్నారు. ఉమెన్ డెవలప్‌మెంట్ – చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శారద, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల డీసీపీఓలు సీహెచ్ సూర్యచక్రవేణి, రాజేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ విశ్వేశ్వర రెడ్డి, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే స్వపరిపాలన

దెందులూరు: క్షేత్రస్థాయిలో అవగాహనతోనే గ్రామ పంచాయతీలో స్వపరిపాలన అందుతుందని ఎంపీడీఓ కె.శ్రీలత అన్నారు. దెందులూరు, ఏలూరు మండలాల మహిళ గ్రామ సర్పంచ్ మహిళా సాధికారతపై ఏలూరు డీఎల్‌డీసీ కార్యాలయంలో మూడు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ శ్రీలత మాట్లాడారు. మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. సమావేశంలో మహిళా సర్పంచులు పాల్గొన్నారు.

లయనిజం ద్వారా పేదలకు సాయం



లయన్స్ సేవా మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గవర్నర్ వేణుబాబు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): 108 సంవత్సరాల చరిత్ర గల లయనిజం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అనేక రూపాల్లో పేదలకు సేవలు అందిస్తున్నట్టు లయన్స్ జిల్లా 316జీ గవర్నర్ కాకరాల వేణుబాబు తెలిపారు. లయన్స్ జిల్లా ఆధ్వర్యంలో ఏలూరు గ్రీన్‌సిటీలో ఉన్న లయన్స్ జిల్లా కార్యాలయంలో బుధవారం సేవా మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుబాబు మాట్లాడుతూ లయన్స్ సేవా మహోత్సవంలో భాగంగా 10 మంది పదో తరగతి పేద విద్యార్థులకు సైకిళ్లు, టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వటంతో పాటు 35 కుట్టు మెషీన్లు పేద మహిళలకు అందించామని, 10 మంది పేద విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున అందించామన్నారు. లయన్స్ జిల్లా నాయకులు సీహెచ్ రామ్మోహనరావు, సీహెచ్ అవినాష్ రాజు, సహకారంతో డిస్ట్రిక్ట్ సర్వీస్ ఫండ్‌తో ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎలక్ట్ ఎన్‌వీవీఎస్ పాపారావు నాయుడు, మొదటి ఉప గవర్నర్ ఎలక్ట్ డి.సుబ్బారావు, పూర్వపు జిల్లా గవర్నర్లు పి.సుభాష్ బాబు, ఎం శ్రీరామ్ సురేష్, పీ. విజయ భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి రవికుమార్, ఈపూరి సత్యనారాయణ, వేమా కోటేశ్వరరావు, సీహెచ్ కృష్ణంరాజు, వి.మురళీ మోహనరావు, కేవీ కిషోర్ కుమార్, జిల్లా నాయకులు ఎం. శ్రీహరి, వీ. రామారావు, ఎల్. వెంకటేశ్వరరావు, పుట్టా విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఒంటరి చేసి ఓడించాలి



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న రవి

ఏలూరు (టూటౌన్): బీజేపీని ఒంటరి చేసి ఓడించాలని సీపీఎం వర్గ, ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజాపునాదిని పెంచుకోవాలని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. ఏలూరులోని పవర్ పేటలోగల సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ శాఖ కార్యదర్శులు, ముఖ్య నాయకుల శిక్షణ తరగతుల్లో బుధవారం ఆయన మాట్లాడారు. అఖిలభారత మహాసభల నిర్ణయాలు, శాఖ కార్యదర్శి పని విధానం, ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశంపై రవి మాట్లాడుతూ సీపీఎం అఖిలభారత 24వ మహాసభల్లో ఆమోదించిన రాజకీయ తీర్మానం, నిర్మాణ నివేదికపై చర్చించారు. 2024 ఎన్నికల్లో పార్టీ తీసుకున్న ఎత్తుగడల్లో భాగంగా దేశంలో ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను దెబ్బకొట్టగలిగామని తెలిపారు. బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవాలని, వామపక్షాల బలం పెరిగే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మె, వ్యవసాయ కార్మిక, రైతుల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు జి.రాజు, కె.శ్రీనివాస్, ఎస్ హనుమాన్లు, పి.పాండురంగారావు, ఎన్ నారపల్లి రమణారావు, కట్టా భాస్కర్, ఎస్ మహంకాళి, ఆర్ వి ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స



చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స అందిస్తున్న వైద్యులు

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా కేంద్రంలో తలసేమియా బాధిత చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స అందించినట్లు ఏలూరు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. బుధవారం తలసేమియా భవనంలో 17 మంది తలసేమియా బాధిత చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స అందించారని తెలిపారు. ఇకపై తలసేమియా బాధితులకు వారానికి రెండుసార్లు రక్తమార్పిడి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్, ఎనీమియా వ్యాధి బాధిత చిన్నారులకు రెడ్‌క్రాస్‌లో రక్తమార్పిడి చికిత్స పొందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత చిన్నారుల సహాయకులు, కుటుంబ సభ్యులకు 40మందికి భోజనం ఏర్పాటు చేసిన సిరిపల్లి వసుంధర సత్యనారాయణకు, ప్రోటీన్ పౌడర్లు, పండ్లను పంపిణీ చేసిన ఏలూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్‌జీవీబీ స్వామి, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

శక్తి యాప్‌తో మహిళలు, విద్యార్థినులకు భద్రత



శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): శక్తి యాప్ ద్వారా మహిళలు, విద్యార్థినులకు భద్రత కల్పించడానికి పోలీస్ వ్యవస్థ పని చేస్తోందని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు, ఏలూరు డిఎస్పీ డీ. శ్రావణ్ కుమార్ తెలిపారు. బాలికల ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలనే అంశాలపై శక్తి యాప్‌టోల్ ఫ్రీ నెంబర్ 7993485111, ఏదైనా అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయాలపై స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థినులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, మహిళా తమ ఫోన్లలో శక్తి యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఆపద సమయాల్లో డయల్ 112కు సమాచారం అందించి పోలీసుల సహాయాన్ని పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం అందిస్తే సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ కోటేశ్వరరావు, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎం. సుబ్బారావు, సైబర్ సెల్ ఎస్సై మహిళ ఎస్సై వల్లి పద్మ, సెయింట్ ఆన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, విద్యార్థినిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	30	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	70
వంకాయలు (కాంతులు)	30	బీళ్లచిక్కుడు	--
వంకాయలు (తెలుపు)	34	చామదుంపలు	36
బెండకాయలు	34	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	40	కంద	--
కాకర కాయలు	48	బీట్‌రూట్	40
బీరకాయలు	30	కీరా దోస	40
బీరకాయలు (పందిరి)	40	ఫ్రెంచ్‌బీన్స్	108
క్యాబేజీ	24	అల్లం	60
క్యారెట్	45	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	34	పాలకూర	12
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	28	చుక్కకూర	12
గోరుచిక్కుడు	40	గోంగూర	07-10
దోసకాయలు	20	పుదీనా	05
అనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	90
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	34
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	36
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	24
ఏలూరు - అమరావతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	32
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	32
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - తిరుపతి	16.00	4830	29

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలోని వివిధ సబ్‌స్టేషన్ల పరిధిలో లైన్ మరమ్మతులు, మార్పిడి, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏలూరు డివిజన్ ఈఈ కేఎం అంబేద్కర్ ఇక ప్రకటనలో తెలిపారు. వన్ టౌన్ వెంకన్న చెరువు సబ్ స్టేషన్ పరిధిలో ఏడు కాలువల సెంటర్, కొత్తగూడెం, మోటేపల్లి వారి వీధి, మేక వారి వీధి, కబేళా, తూర్పువీధి, శివాలయం ప్రాంతం, సాయిబాబా మందిరం పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. శాంతి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో శాంతి నగర్, సీఆర్‌ఆర్ కళాశాల, ఫిరంగుల దిబ్బ, కట్టా సుబ్బారావు తోట, గ్లేవియర్ నగర్, శాతవాహన నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. గ్రీన్ సిటీ ఫీడర్ పరిధిలో హనుమాన్ నగర్, ఎన్‌టీఆర్ కాలనీ, గ్రీన్ సిటీ, పెపాడు రోడ్డు, శివ నగర్, సాయి నగర్, గణేష్ కాలనీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

వైఎస్ విగ్రహ ధ్వంసం పైశాచిక చర్య



గారపాటి నాగేశ్వరరావు

ఏలూరు (టూటౌన్): మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పైశాచిక చర్య అని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు విమర్శించారు. స్థానిక ఎన్‌ఆర్ పేటలో బుధవారం ఆయన మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం, వైఎస్సార్ విగ్రహం పక్కపక్కనే ఉండగా కొందరు దుండగులు వైఎస్సార్ విగ్రహం తల, చెయ్యి విరగ్గొట్టడం దారుణమన్నారు. కక్ష సాధింపు ఉంటే రాజకీయంగా ఎదుర్కోండి, విగ్రహాలపై తమ ప్రతాపమా అంటూ సవాల్ విసిరారు. ప్రశాంతంగా ఉండే దెందులూరు నియోజకవర్గంలో హింసాయుత వాతావరణాన్ని సృష్టించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పోలీసులు వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నాగేశ్వరరావు కోరారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

ద్వారకాతిరుమల: బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు చేపడతామని ఏలూరు సర్కిల్–2 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జె.గోపాలకృష్ణ హెచ్చరించారు. ద్వారకాతిరుమలలో బుధవారం బాల కార్మికులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలోని పలు దుకాణాలు, హోటళ్లలో, శ్రీవారి కొండపైన ఫ్యాన్సీ షాపుల్లో గోపాలకృష్ణ, జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్, సీఆర్‌పీ అశోక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.మేరి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి.లక్ష్మీ సుజన, అంగన్‌వాడీ టీచర్లు, పోలీస్ సిబ్బంది, క్రాఫ్ సిబ్బంది, సి.ఎస్‌డబ్ల్యూఎస్ సీహెచ్ చంద్రకళ, ఆర్.అమరావతి తదితరులున్నారు.

వృద్ధులకు నేటి నుంచి ఇంటికే రేషన్

దెందులూరు: కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు పైబడిన వారికి గురువారం నుంచి ఈనెల 30 వరకు రేషన్ సరుకులు ఇంటివద్దే పంపిణీ చేస్తారని తహసీల్దార్ జి.విజయ్ కుమార్ రాజు అన్నారు. బుధవారం ఏలూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డీలర్లతో కార్డుదారులు ఇంటి వద్ద పంపిణీ చేయడానికి నిర్ణయించడం చేశారని తెలిపారు.